ప్రజాజ్యోతి

కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

గురువారం 27 ఆగస్టు 2026 www. praja jyothi news.com పేజీలు:09



# కోడెల సంరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా చర్యలు

- కోడెల మృతిపై విచారణకు ఆదేశం
- నూతన గోశాల నిర్మాణానికి 40 ఎకరాల స్థలం
- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- గోశాలను సందర్శించిన విప్ పాల్గొన్న ఆలయ ఈఓ, మున్సిపల్ చైర్మన్ అధికారులు

2

# సీఎంఆర్ ధాన్యం దుర్వినియోగం.. మిల్లర్లపై కేసులు




**కొడిమ్యాల, ఆగస్ట్ 26,(ప్రజాజ్యోతి):**

ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగానికి సంబంధించిన కేసులో రెండు రైస్ మిల్లుల నిర్వహకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలం శ్రీరాములపల్లి గ్రామంలోని అమృత అగ్రో ఇండస్ట్రీస్, శ్రీ హరిహర అగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులకు రబీ 2022-23, ఖరీఫ్ 2025-26 సీజన్లకు సంబంధించిన ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ విధానంలో సేకరించడం జరిగిందని, అయితే రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఆదేశాలు,సూచనలు పాటించకుండా ప్రభుత్వానికి చెందిన సీఎంఆర్ ధాన్యాన్ని అక్రమంగా దుర్వినియోగం చేసి స్వలాభం కోసం మళ్లించినట్లు సివిల్ సప్లై జగిత్యాల జిల్లా మేనేజర్ ఎ.జి జితేంద్ర ప్రసాద్ ఫిర్యాదు మేరకు ముక్క గంగాధర్ మరియు ఇతర బాగస్వా ములపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# కుర్మపల్లిలో రూ.15 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం



- ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ్
- 24 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ

**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 26 ప్రజా జ్యోతి:**

పెద్దపల్లి మండలం కుర్మపల్లి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. రూ.15 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. అనంతరం 'గుడిసెలేని తెలంగాణ' కార్యక్రమంలో భాగంగా ఎంపికైన 24 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. మిగతా 2 లో

# చిన్న కోతతో భుజం, మోకాలి కి ఆర్థ్రోస్కోపీ సేవలు

- త్వరగా కోలుకోవడం, తక్కువ నొప్పి ప్రధాన ప్రయోజనాలు:
- డాక్టర్ సుకేష్ రావు యశోద హాస్పిటల్



**కరీంనగర్ టౌన్ ఆగస్టు 26 (ప్రజా జ్యోతి )**

అధునాతన వైద్య సాంకేతికతతో భుజం, మోకాలి సమస్యలకు చిన్న కోతతో కూడిన ఆర్థ్రోస్కోపీ చికిత్సలను విస్తరించినట్లు యశోద హాస్పిటల్స్ సికింద్రాబాద్‌కు చెందిన ఆర్థోపెడిక్ నిపుణుడు డాక్టర్ సుకేష్ రావు సంకినేని తెలిపారు. భుజం ఆర్థ్రోస్కోపీ, మోకాలుకి ఆర్థ్రోస్కోపీ ద్వారా వివిధ కీళ్ల సమస్యలను ఖచ్చితంగా గుర్తించి, తక్కువ కోతతో చికిత్స అందించవచ్చని పేర్కొన్నారు.ఆర్థ్రోస్కోపీ విధానంలో పెన్సిల్ పరిమాణంలో ఉండే ఆర్థ్రోస్కోప్‌కు అమర్చిన హై-డెఫినిషన్ కెమెరా, ఫైబర్-ఆప్టిక్ లైటింగ్ సహాయంతో కీళ్ల లోపలి భాగాలను స్పష్టంగా పరిశీలిస్తారు. మిగతా 2 లో



# కోడెల సంరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా చర్యలు

మొదటిపేజీ తరువాయి

**వేములవాడ,ఆగస్ట్,26:ప్రజాజ్యోతి.**

వేములవాడ రాజన్న ఆలయానికి భక్తులు సమర్పిస్తున్న కోడెలు, ఆవుల సంరక్షణ కోసం గోశాలను మరింత పటిష్టం చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గోశాలను సందర్శించారు...ఇటీవల ఐదు కోడెలు మృతి చెందిన ఘటనపై, గోశాల నిర్వాహకులు, దేవాదాయ శాఖ అధికారులు, సంబంధిత పశు వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.వారు మాట్లాడుతూ చిన్న వయసు కోడెలను దూర ప్రాంతాల నుంచి తీసుకురావడం, వాతావరణ మార్పులు, వ్యాధులు తదితర కారణాల వల్ల ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు.భక్తులు రాజన్నకు మొక్కు చెల్లించే ఉద్దేశంతో పాలు మరవని చిన్న కోడెలను సమర్పించకుండా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కనీసం ఏడాది వయసు వచ్చిన తర్వాత కోడెలను సమర్పిస్తే అవి వాతావరణానికి అలవాటు పడి అనారోగ్యానికి గురికాకుండా ఉండే అవకాశం ఉంటుందని సూచించారు.గోశాలకు కొత్తగా వచ్చే కోడెలను 15 రోజుల పాటు క్వారంటైన్‌లో ఉంచి, వయసు ఆధారంగా గ్రేడింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. చిన్న కోడెలు, పెద్ద కోడెలను వేర్వేరుగా ఉంచేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఒకదానిపై మరొకటి ఎగబడటం, పొడుచుకోవడం వంటి ఘటనలతో గాయాలు కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.వర్షాకాలం నేపథ్యంలో గోశాలలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఎప్పటికప్పుడు శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గోశాలలో పచ్చిగడ్డి, దాతలు అందించే పశుగ్రాసంతో పాటు అవసరమైన దాణాను నాణ్యతలో రాజీ లేకుండా అందిస్తున్నామని తెలిపారు.ఇటీవల జరిగిన కోడెల మృతి ఘటనపై సమగ్ర విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు. మానవ తప్పిదం లేదా అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఘటన జరిగిందని తేలితే ప్రభుత్వ పరంగా తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని చెప్పారు..వేములవాడలో ఆధునిక పద్ధతుల్లో నూతన గోశాల నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు 40 ఎకరాల స్థలాన్ని సేకరించి, క్యాబినెట్ ఆమోదం కూడా పొందినట్లు తెలిపారు. త్వరలోనే నిర్మాణానికి సంబంధించిన చర్యలు చేపట్టి వీలైనంత త్వరగా నూతన గోశాలను అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తామని చెప్పారు.ప్రస్తుతం ఉన్న గోశాల సామర్థ్యాన్ని కూడా పెంచుతున్నామని, భక్తులు సమర్పించే కోడెలను సక్రమంగా సంరక్షించి, అవసరమైన సమయంలో భక్తులకు అందించే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పాలు ఇవ్వలేని పరిస్థితికి చేరుకున్న ఆవులను కూడా కొందరు భక్తులు ఆలయానికి తీసుకొచ్చి వదిలేస్తున్నారని, వాటి సంరక్షణకు కూడా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని రాజన్న ఆలయానికి సమర్పించే కోడెల సంరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా ప్రభుత్వం, దేవాదాయ శాఖ, పశుసంవర్ధక శాఖ సమన్వయంతో పనిచేస్తామని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# చిన్న కోతతో భుజం, మోకాలి కి ఆర్థ్రోస్కోపీ సేవలు

మొదటిపేజీ తరువాయి



చిన్న రంధ్రాల ద్వారా చికిత్స చేయడం వల్ల చుట్టుపక్కల ఆరోగ్యకరమైన కణజాలానికి నష్టం తక్కువగా ఉంటుందని వైద్యులు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ సుకేష్ రావు సంకినేని మాట్లాడుతూ, సంప్రదాయ శస్త్రచికిత్సలతో పోలిస్తే ఆర్థ్రోస్కోపిక్ విధానంలో కోత చాలా చిన్నగా ఉండటంతో కండరాలు, చుట్టుపక్కల కణజాలాలకు తక్కువ నష్టం జరుగుతుందని చెప్పారు. దీంతో శస్త్రచికిత్స అనంతరం నొప్పి తగ్గడంతో పాటు, రికవరీ వేగంగా ఉండే అవకాశం ఉంటుందని తెలిపారు. రోగి పరిస్థితి, శస్త్రచికిత్స రకం ఆధారంగా చికిత్స అనంతరం అదే రోజు ఇంటికి వెళ్లే అవకాశం కూడా ఉంటుందని పేర్కొన్నారు.షోల్డర్ ఆర్థ్రోస్కోపీ ద్వారా రోటేటర్ కఫ్ టియర్స్, ల్యాబ్రల్ టియర్స్, షోల్డర్ ఇంపింజ్‌మెంట్, పదేపదే భుజం జారిపోవడం వంటి సమస్యలకు చికిత్స అందించవచ్చు. అలాగే ఎంపిక చేసిన కేసుల్లో ఫ్రోజెన్ షోల్డర్‌కు సంబంధించిన చికిత్సలు కూడా అందుబాటులో ఉంటాయి.మోకాలి ఆర్థ్రోస్కోపీ ద్వారా మెనిస్కస్ టియర్స్, ఏ సి ఎల్ /పి సిఎల్ పునర్నిర్మాణ శస్త్రచికిత్స, కార్టిలేజ్ లేదా చిన్న ఎముక ముక్కలను తొలగించడం, ప్రారంభ దశలోని కొన్ని కీళ్ల సమస్యలకు అవసరమైన డీబ్రైడ్‌మెంట్ వంటి చికిత్సలు నిర్వహించవచ్చు.యశోద హాస్పిటల్స్ సికింద్రాబాద్‌లో ఆధునిక ఆర్థ్రోస్కోపీ పరికరాలు, ఫ్లూయిడ్ ప్రెజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్, మైక్రో ఇన్‌స్ట్రుమెంట్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. స్పోర్ట్స్ మెడిసిన్ నిపుణులు, ఫిజియోథెరపిస్టుల బృందం రోగుల నిర్ధారణ నుంచి శస్త్రచికిత్స అనంతర పునరావాసం వరకు సమగ్ర వైద్య సేవలు అందిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ సిబ్బంది శ్రీకాంత్, మహేందర్ పాల్గొన్నారు.

# నూతన ఎస్సైని కలిసిన గౌడ సంఘ సభ్యులు

**ఇల్లంతకుంట ఆగస్టు26(ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం ఇటీవల బదిలీపై వచ్చిన ఎస్సై ఉపేంద్ర చారి ని బుధవారం రోజు మండల గౌడ సంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిషి. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు తమ సంఘం తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు పాల్గొన్నారు.



# కుర్మపల్లిలో రూ.15 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు అర్హులైన నిరుపేదలకు సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయిస్తోందన్నారు.కుర్మపల్లి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులతో ప్రజలకు రాకపోకలకు సౌకర్యం కలగడంతో పాటు గ్రామాభివృద్ధి మరింత వేగవంతం కానుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికైన లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణ పనులను చేపట్టి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.





# యువత స్వయం ఉపాధితో ముందుకు రావాలి

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ,ఆగస్ట్,26:ప్రజాజ్యోతి.**

యువత స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..

బుధవారం వేములవాడ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆసుపత్రితో పాటు అడ్వాన్ మెన్స్ వేర్ను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతలో ప్రతిభ, నైపుణ్యాలు పుష్కలంగా ఉన్నాయని, వాటిని సరైన దిశలో వినియోగించుకుని స్వయం ఉపాధి రంగంలో రాణించాలని సూచించారు.

ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ, ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకుని యువత ఉపాధి అవకాశాలు కల్పించుకోవాలని అన్నారు.

వేములవాడ పట్టణంలో నూతనంగా ఆసుపత్రి,వస్త్ర దుకాణం ఏర్పాటు చేయడం అభినందనీయమని, స్థానికులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు మరికొందరికి ఉపాధి అవకాశాలు కల్పించేలా వ్యాపారాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు...

# కొనరావుపేట మండల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

## - కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను కలిసిన బిజెపి నాయకులు



**కొనరావుపేట, ఆగస్టు.26(ప్రజాజ్యోతి)**

కోనరావుపేట బిజెపి మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ,బీజేపీ నాయకులతో కలిసి కొనరావుపేట అభివృద్ధికి నిధులు మంజూరు, చేయాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. దానికి వారుసానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కొనరావుపేట మండల కేంద్రంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులపై, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై కేంద్ర మంత్రితో చర్చించారు.మండలంలో ప్రధానంగా తాగునీటి సరఫరా, సరైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుతో పాటు, రైతులు, మరియు సామాన్య ప్రజల ప్రయోజనార్థం చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకుకేంద్ర ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని నాయకులు వినతిపత్రం అందజేశారు.మండల సమస్యలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంతో సానుకూలంగా స్పందించారు. కొనరావుపేట మండల సమగ్ర అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని, సంబంధిత అధికారులతో మాట్లాడి నిలిచిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే సమస్యల పట్ల చొరవ చూపిన కేంద్ర మంత్రికి ప్రతినిధి బృందం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బైరగోని సురేష్ గౌడ్ బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా జయరామ్ అజ్మీరా తండా సర్పంచ్ తీగల రవీందర్ గౌడ్ మాజీ ఎంపీపీ ఎడ్ల సుధాకర్, బీజేపీ ఉప అధ్యక్షులు, చింతల పరశురాం బీజేపీ మండల ఉపాధ్యక్షులు తీగల జయశ్రీ మహిళా మోర్చా అధ్యక్షురాలు అజ్మీరా వినోద్ ,అరె రేణుక,చోటపెల్లి సరళ ,మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు.

# అంబేద్కర్ యువజన సంఘం మండల కన్వీనర్ గా మురళి



**చొప్పదండి, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం చొప్పదండి మండల కన్వీనర్ గా కోనేరుపల్లికి చెందిన గజ్జల మురళిని నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ తెలిపారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గజ్జలకాంతం ఆదేశాల మేరకు ఈ నియామకం చేసినట్లు పేర్కొన్నారు. మురళీ గత కొంతకాలంగా సంఘంలో క్రియాశీల కార్యకర్తగా పనిచేస్తూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను, సిద్ధాంతాలను గ్రామ గ్రామాన విస్తరింప చేయడంలో అహర్నిశలు కృషి చేస్తున్నారని అభినందించారు. తన సేవలను గుర్తించి ఈ అవకాశం కల్పించినట్లు చెప్పారు.

# ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 26( ప్రజా జ్యోతి)**

ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జన్మదినాన్ని పురస్కరించుకుని సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బుధవారం మీలాద్ ఉన్ నబీ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో పలు కార్యక్రమాలు చేపట్టారు.జామే మజీద్ నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా మీదుగా పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగింది. పెద్ద సంఖ్యలో యువత ర్యాలీలో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టి, ప్రధాన ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాటు చేశారు. సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేసి సేవాభావాన్ని చాటుకున్నారు. అనంతరం జామే మజీద్ నుంచి దర్గా వరకు ముస్లిం సోదరులు పాదయాత్ర నిర్వహించారు.ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ వద్ద నిర్వహించిన ఖీర్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు శాంతి, సోదరభావం, దయ, మానవత్వం, సేవాభావం వంటి విలువలను చాటుతూ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ సమీ, మాజీ అధ్యక్షులు, యూసుఫ్, ముస్తఫా, సత్తార్, సయ్యద్ సమద్, రఫిక్, మునీర్, సయ్యద్ సోహెల్, సయ్యద్ అక్రమ్, రైస్, మహమూద్, షాదాబ్, అంజద్, చాంద్, మత పెద్దలు పాల్గొన్నారు.





## నూతన కార్యవర్గం తెలంగాణ గౌడ యువజన సంఘం సభ్యులను ఘనంగా సన్మానించిన

### - జిల్లా గౌడ సంఘ అధ్యక్షులు అబ్బ సాని సందీప్ గౌడ్

**గంభీరావుపేట ఆగస్టు 26 (ప్రజా జ్యోతి):**

గంభీరావుపేట: తెలంగాణ గౌడ యువజన సంఘం గంభీరావుపేట మండల నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షులు గట్టు నరేష్ గౌడ్ గారి సూచనల మేరకు, జిల్లా అధ్యక్షులు అబ్బసాని సందీప్ గౌడ్ గారి ఆధ్వర్యంలో నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆశయ్యగారి చంద్రశేఖర్ గౌడ్ , మరియు పలువురు గౌడ యువకులు పాల్గొన్నారు. నూతనంగా నియమితులైన మండల కార్యవర్గ సభ్యులను జిల్లా యువజన గౌడ సంఘ అధ్యక్షులు అబ్బసాని సందీప్ గౌడ్ బుధవారం రోజున ఎన్నికైన యువజన గౌడ సంఘ సభ్యులుమండల అధ్యక్షులు:

**గొల్లపల్లి నరేష్ గౌడ్,ఉపాధ్యక్షులు:**

గుర్రం రాజు గౌడ్ కొత్తపల్లి
కుషిగుంపుల సురేష్ గౌడ్

**ప్రధాన కార్యదర్శి:**

ఆశయ్యగారి నవీన్ గౌడ్ తో పాటు పలువురు కార్యదర్శులను గౌడ సంఘ సభ్యులను ఘనంగా సన్మానించారు.



## మామిడిపెల్లిలో ఇల్లు కూలి మహిళా మృతి

**కొనరావుపేట,ఆగస్టు.26(ప్రజాజ్యోతి)**

కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో శిధిలవస్తలో ఉన్న ఇల్లు కూలిపోవడంతో ఇంట్లో నిద్రిస్తున్న గుమ్మడి లక్ష్మి, (40) అక్కడికక్కడే మృతి చెందింది. పాత ఇల్లు కావడంతో గోడలు పైకప్పు కూలినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆమె నిరుపేద కుటుంబానికి చెందిన వారని ఆమె మృతితో కుటుంబంలో తీవ్ర విషాదంలో మునిగిపోయిందని పేర్కొన్నారు. ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ మృతురాలి కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్థిక సహాయం చేయాలని కోరారు.



# ఎరువులు కష్టాలు...ఈపాస్ తంటలు..

# 'బుక్కైన రైతులు!

**కొనరావుపేట,ఆగస్టు.26(ప్రజాజ్యోతి)ౕ**

ఒంద్ర ప్రభుత్వం అన్ని రకాల ఎరువుల అమ్మ కాలు ఆన్లైన్లో జరిగేలా ఫ్రేం వర్క్ ఫర్ ఫర్టి లైజర్ సేల్(ఎఫ్ఎఫ్ఎస్) పేరుతో నూతన యాప్ ని తీసుకొచ్చింది.. ఇదివరకే యూరియా విక్రయాలు 'ఫర్టిలైజర్' యాప్లో కొనసాగుతుం డగా.. ఇక నుంచి కొత్త యాప్ ను వినియోగించాల్సి ఉంటుంది.. ఇందుకు రైతులు ముందుగా రిజిస్టర్ చేసుకోవాలి. దుకాణాల్లోని ఈ పాస్ యంత్రాల్లో వివరాలు నమోదు చేసిన తర్వాత ఎరువులు ఇవ్వాల్సి ఉంటుంది ఈ సమస్యలు రైతులకు ఇబ్బందిగా మారింది

**మొరాయిస్తున్న ఈపాస్ యంత్రాలు..**

కేంద్రం ప్రవేశ పెట్టిన నూతన ఎఫ్ఎఫ్ఎస్ యాప్లో ఎరువుల విక్రయానికి దుకాణదా రులు ఇబ్బందులు పడుతున్నారు. ఎరువుల వివరాలను ఈ పాస్ మిషన్లో నమోదు చేసిన తర్వాతఎరువులు ఇవ్వాల్సి ఉండ టంతో " సమాస్యలు ఎదురవు తున్నాయి. ఈ సమస్యలు తొలగితే.. అమ్మకాలు పారదర్శకంగా జరుగుతాయి. దుకాణదారులు కృత్రిమ కొరత సృష్టించడానికి వీలుండదు.

**వివరాల నమోదు తప్పనిసరి..**

రైతులు సాగు చేసిన పంటల వివరాలను తప్పనిసరిగా ఆధార్ కార్డుకు అనుసంధానం చేసిన ఫోను నంబరుతో రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉండగా సర్వర్ మొరాయిస్తోంది. దీంతోదుకాణదారులు ఒక్కో రైతుకు 10-20 నిమిషాలు కేటాయించాల్సి వస్తోంది. మరికొందరు దుకాణదారులకు నూతన యాప్పై సరైన అవగాహన లేక ఇబ్బందిపడుతున్నారు. కేంద్రం తీసుకొచ్చిన నూతన యాప్ ద్వారా ఎరువులు పొందాలంటే ఆన్లైన్లో



రైతుల వివరాలు కనిపించాలి. సెల్ఫోన్ కు వచ్చిన ఓటీపీ ఆధారంగా లాగిన్ కావటంతో పంటల వివరాలు, ఎరు వుల బస్తాల సంఖ్య కనిపిస్తుంది. ఫార్మర్ రిజిస్ట్రే షన్ చేయించుకోని రైతులకు ఆన్లైన్లో డాటా 'నాట్ ఫౌండ్' అని రావటంతో ఎరువులను పొందడానికి అవకాశం లేదు. రైతులు ఏఈవో లను సంప్రదిస్తే ఆన్లైన్లో నమోదు చేస్తారు

**మండల మ్యాపింగ్ తో తంటలు ...**

కేంద్రం అమలు చేస్తున్న నూతన యాప్లో ఎరువుల బుకింగ్ కు మండల మ్యాపింగ్ విధానం అమలు చేస్తున్నారు. ఒకే రైతుకు రెండు, మూడు మండలాల పరిధిలో, శివారులో సాగు భూములు ఉండగా ఒకే చోట ఎరువులు పొందటానికి వీల్లేకుండా పోయింది. దీంతో ఎన్ని మండలాల పరిధిలో భూములుంటే అక్కడే ఎరువుల బుకింగ్ చేయాల్సి రావటంతో వ్యయ, ప్రయాసలకు గురవుతున్నారు. సాగు విస్తీర్ణం మేరకు ఆన్ లైన్లో వివరాల ఆధారంగా ఒకే చోట ఎరు వులు పొందేలా వెసులుబాటు కల్పించాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ ఎరువులు అందజేయాలని మండల రైతులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నారు

# క్రీడా ప్రతిభకు సుల్తానాబాద్ వేదిక

### - టేబుల్ టెన్నిస్, చెస్ శిక్షణకు ఎస్ఎన్ఆర్ స్పోర్ట్స్ అకాడమీ ప్రారంభం

### - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు





**సుల్తానాబాద్, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి):**

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించేలా ప్రోత్సహించాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు. సుల్తానాబాద్ పట్టణంలోని గాంధీనగర్లో కోచ్ బొల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్ఎన్ఆర్ టేబుల్ టెన్నిస్, చెస్ స్పోర్ట్స్ అకాడమీని బుధవారం మున్సిపల్ చైర్పర్సన్ బిరుదు కృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో క్రీడలపై ఆసక్తి పెంచాలని సూచించారు. క్రీడాకారుల్లోని ప్రతిభను గుర్తించి నిపుణులైన కోచ్లతో సరైన శిక్షణ అందిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉంటుందని అన్నారు. సుల్తానాబాద్లో టేబుల్ టెన్నిస్, చెస్ క్రీడలకు ప్రత్యేకంగా అకాడమీ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎస్ఎన్ఆర్ అకాడమీ ద్వారా స్థానిక విద్యార్థులు, యువ క్రీడాకారులకు మెరుగైన శిక్షణ అందించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మున్సిపల్ చైర్పర్సన్ బిరుదు కృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్ మాట్లాడుతూ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు స్పోర్ట్స్ అకాడమీలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించేలా కృషి చేయాలని సూచించారు. అకాడమీని సద్వినియోగం చేసుకుని జిల్లా, రాష్ట్ర స్థాయిలో సత్తా చాటాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ అంతటి పుష్పలత, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ సంజీవ్కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ, టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కోడం అజయ్, కౌన్సిలర్ వర ప్రదీప్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అబ్బాయి గౌడ్, గరిగే శ్రీనివాస్, నీరుకుళ్ల సర్పంచ్ సతీష్, ఎలిగేడు సర్పంచ్ కప్పల ప్రవీణ్, స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి అమీర్శెట్టి తిరుపతి, పీఈటీ కార్యదర్శి దాసరి రమేష్, కుమార్, కిషోర్, జగిత్యాల టేబుల్ టెన్నిస్ కోచ్ శ్రీకాంత్, కరీంనగర్ టేబుల్ టెన్నిస్ కోచ్ గౌతమ్రెడ్డి, పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ఇక్బాల్, కోశాధికారి గోపీకృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయులు నరేష్, వెంకటేష్, శేఖర్, విద్యార్థులు, క్రీడాకారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

## - మంథని మున్సిపల్ చైర్మన్ - వొడ్నాల శ్రీనివాస్



**మంథని, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి):**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంథని జూనియర్ కళాశాల మైదానంలో మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ వ న మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ పచ్చదనం పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయవచ్చని తెలిపారు. మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం అనే సందేశంతో వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని సీఐ బుద్దే స్వామి, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలక వర్గ సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, మాచిడి రాజు గౌడ్, పోతరబోయిన శ్రీలత, వేముల లక్ష్మి, ఎల్లంకి వంశీధర్ లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంథని అక్షర పాఠశాలలో వైభవంగా ఓనం పండుగ వేడుకలు





**మంథని, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి):**

కేరళ సంప్రదాయ పంటల పండుగ అయిన ఓనంను రంగురంగుల పుష్పాల ముగ్గులతో మంథని అక్షర పాఠశాల ప్రాంగణం కళకళలాడింది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, సాంస్కృతిక సంప్రదాయాలను, సామరస్యాన్ని ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ బిందు అశోక్, బోధన, బోధనేతర సిబ్బందితో కలిసి ఈ వేడుకలకు నాయకత్వం వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి రంగురంగుల తాజా పువ్వులతో పాఠశాల ప్రధాన ప్రాంగణంలో అద్భుతమైన పూక్కళం (పూల తివాచీ)ని ఏర్పాటు చేయడం ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, ఈ సందర్భానికి అందాన్ని, నిజమైన పండుగ వాతావరణాన్ని జోడించారు. సంప్రదాయ జానపద గీతాలు, ప్రదర్శనలతో సహా సాంస్కృతిక కార్యక్రమాలు ఓనం పండుగ వేడుకలకు వన్నె తెచ్చాయి. ఈ పండుగతో ముడిపడి ఉన్న ఐక్యత, సమానత్వం, శ్రేయస్సు వంటి విలువలను చాటిచెప్పాయి. సభను ఉద్దేశించి ప్రిన్సిపాల్ బిందు అశోక్ మాట్లాడుతూ విద్యార్థులలో సాంస్కృతిక అవగాహన, పరస్పర గౌరవం, ఐక్యతను పెంపొందించడానికి విద్యాసంస్థలలో విభిన్న ప్రాంతీయ పండుగలను జరుపుకోవడం యొక్క ప్రాముఖ్యతను చెప్పారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది అందరికీ ఓనం శుభాకాంక్షలు తెలియజేస్తూ, అందరికీ శాంతి, సమృద్ధి కలగాలని ఆకాంక్షించారు. స్వీట్లు పంపిణీతో వేడుకలు ముగిశాయి.

# ఆగస్టు 31న మాలల చలో సెక్రటేరియట్ ముట్టడి



**గంభీరావుపేట ఆగస్టు 26(ప్రజా జ్యోతి);**

ఎస్సీ వర్గీకరణ అనంతరం మాలలు మాల అనుబంధ కులాలకు విద్య ఉద్యోగాలు పదోన్నతుల్లో అన్యాయం జరిగిందని నిరసిస్తూ బుధవారం ఎస్సీ రోస్టర్ విధానాన్ని తక్షణమే సవరించకపోతే, ఆగస్టు 31న మాలల ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని సెక్రటేరియట్ను ముట్టడిస్తామని పిలుపునిస్తూ గంభీరావుపేట మండలంలోని అన్ని గ్రామాల మాలలు మరియు మాల ఉప కులాలు విద్యార్థులు యువతి యువకులు అన్ని గ్రామాల నుండి తరలిరావాలని సెక్రటేటివ్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా మాలల ఐక్యవేదిక జిల్లా నాయకులు ఎగదండి స్వామి బండ రమేష్ రెడ్డి మల్ల రాజనర్సు ఎడబోయిన రాజు మల్యాల రాజ్ మీరు తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ ఆధ్వర్యంలో ముందస్తు రాఖీ వేడుకలు

## - కవితక్క రాఖీ భరోసా.. కార్యక్రమంలో భాగంగా వేడుకలు

## - "ఆడబిడ్డగా అందరికీ అండగా ఉంటాం" సిరవేన స్వప్న

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 26 ప్రజా జ్యోతి;**

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ఆదేశాల మేరకు పెద్దపల్లిలో ముందస్తు రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రక్షణ సేన సీనియర్ నాయకురాలు సిరవేన స్వప్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంనికి పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జి సతేంద్ర కొమురయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైల్వే స్టేషన్, బస్టాండ్, వ్యాన్ అసోసియేషన్, మానసిక వికలాంగుల స్ఫూర్తి కేంద్రంలో విద్యార్థులకు, సోదరులకు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సిరవేన స్వప్న మాట్లాడుతూ.. "ఆడబిడ్డగా ప్రతి అన్నదమ్ముడికి అండగా ఉంటాను. మీకు రక్షణగా నిలుస్తాను" అనే సందేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. తెలంగాణ రక్షణ సేన లక్ష్యం ప్రజలకు భరోసా, రక్షణ కల్పించడమేనని పేర్కొన్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ ప్రతి గ్రామం, ప్రతి వాడలో "అన్నా.. నీకు నేనున్నా" అనే ఆత్మీయత, రక్షణ భావనను చాటేలా ఇలాంటి కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సిరావేన స్వప్న పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నాయకులు బొంగోని శంకర్ గౌడ్, సిరిపురం శారదా, దాసరి సౌమ్య, మల్యాల కరుణాకర్, బొడిగె మహేష్, ఎంచెర్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.



# భాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బీజేపీ కార్యకర్తలు

**తిమ్మాపూర్, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి)**

కరీంనగర్ జిల్లా వచ్చునూర్ గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త మద్దూరి చిరంజీవి గత నాలుగురోజుల క్రితం అనారోగ్య కారణాలతో మృతి చెందారు.కాగా చిరంజీవి కుటుంబానికి సహాయమందించాలనే ఉద్దేశ్యంతో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్ మండల బీజేపీ గ్రూప్ ద్వారా సహాయంకోసం పెట్టిన మెసేజ్ ద్వారా మండలంలోని బీజేపీ కార్యకర్తలు కొంతమంది కలిసి ఉప్పులేటి జీవన్ ద్వారా సేకరించిన 16 వేల రూ.లను స్థానిక కార్యకర్తల సమక్షంలో ద్వారా మృతుని తండ్రి మొండయ్య కు బుధవారం అందించారు.తోటి కార్యకర్త మృతి చాలా భాదాకరంగా భావించి తమ వంతుగా అందించే సహాయం మృతుని కుటుంబానికి ఏదోరకంగా ఉపయోగపడ్తుందనే ఉద్దేశ్యంతో ఈ సహాయ కార్యక్రమం చేసినట్లు,ఈ కార్యక్రమానికి సహకరించిన వారికి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ బూత్ అద్యక్షులు వీణవంక అంజయ్య,ఉప్పులేటి జీవన్,రాంహన్మాన్ నగర్ ఉప సర్పంచ్ అందే శేఖర్,బండి స్వామి,పింగళి అమర్ వర్ధన్ రెడ్డి, ఉప్పులేటి బాబు,ఉప్పులేటి చిరంజీవి,మద్దూరి సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# కోనరావుపేట ఎస్ఐ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన మరిమడ్ల బిజెపి నాయకుల

**కొనరావుపేట,ఆగస్టు.26(ప్రజాజ్యోతి)**

కోనరావుపేట పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రామ్మోహన్ ను కోనరావుపేట మండలం మరిమడ్ల బిజెపి నాయకులు కుమ్మరి దిలీప్, కుమార్, బొల్లం శ్రీనివాస్, శ్రీగాధ వేణు ,ఉల్లెందుల మధుకర్ ,కొండం దేవ నరసయ్య, జింక అనూక్,లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందిస్తామని సూచించారు. సామాన్య ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా త్వరగతిన న్యాయం అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఎస్సై రామ్మోహన్ మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యకలాపాలు నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా పోలీసులను ఆశ్రయించాలని భరోసా ఇచ్చారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు.




# ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్

**గంభీరావుపేట ఆగస్టు 26 (ప్రజా జ్యోతి);**

గంభీరావుపేట: మండల కేంద్రంలోని దోస్తులగూడెం కాలనీలో బరిగెల రాజుకళ్యాణి దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు హమీద్ ముఖ్యఅతిథిగా హాజరై దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం గూడు లేని ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. పేద ప్రజల కళ్లల్లో ఆనందాన్ని చూడాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహ అవసరాలకు ఉచిత విద్యుత్, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ వంటి సంక్షేమ కార్యక్రమాల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తోందని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేసి



పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తుందని, ప్రజల గుండెల్లో కాంగ్రెస్ పార్టీ చిరస్థాయిగా నిలిచిపోతుందని హమీద్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు వేషాల వెంకటి, నాంపల్లి శంకర్, బంటు ప్రసాద్, ఎడబోయిన శ్యామ్, దోసెల రామచంద్రం, మద్దెల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక పెద్దపల్లి

- జష్నే ఈ మిలాద్ ఉన్ నబీ ర్యాలీలో జ్యూస్ పంపిణీ.

**పెద్దపల్లి ప్రతినిధి ఆగష్టు 26 ప్రజా జ్యోతి;**

జష్నే ఈ మిలాద్ ఉన్ నబీ సందర్భంగా పెద్దపల్లి పట్టణంలో మైనార్టీలు నిర్వహించిన ర్యాలీ సందర్భంగా కొలిపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం జ్యూస్ బాటిళ్లను పంపిణీ చేశారు. కార్యక్రమానికి 18వ వార్డు కౌన్సిలర్ కొలిపాక సంపత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. హిందూ, ముస్లిం సోదరులంతా అన్నదమ్ముల్లా కలిసి మెలిసి జీవిస్తున్నారని తెలిపారు. పట్టణంలో కొనసాగుతున్న ఈ ఐకమత్యం, సోదరభావం ఇలాగే కొనసాగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐఎఫ్ బీ పట్టణ కన్వీనర్ కుక్క శ్రావణ్‌కుమార్, మెహరాజ్, కొలిపాక కృష్ణ, షఫీ, కుక్క అశోక్, నూనె వెంకటేష్, వేల్పుల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



# ఆదివరాహ స్వామి జయంతి ఉత్సవాల్లో దుద్దిళ్ల శ్రీనుబాబు

**రామగిరి, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి) :**

పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ ఆదివరాహ స్వామి జయంతి ఉత్సవాల్లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరిపై ఆదివరాహ స్వామి ఆశీస్సులు ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఉత్సవాల్లో స్వామివారి సేవల్లో విశేషంగా పాల్గొన్న వారికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ ఆధ్వర్యంలో దుద్దిళ్ల శ్రీనుబాబు చేతుల మీదుగా మెమెంటోలు అందజేశారు. అనంతరం ఆలయ పాలక మండలి సభ్యులు, అధికారులు, సిబ్బందిని శాలువాలతో ఘనంగా సత్కరించారు.



# ఉద్యోగుల సమస్యలపై ఆర్జీ-3 యాజమాన్యంతో ఐఎన్‌టీయూసీ చర్చలు

**రామగిరి, ఆగస్ట్ 26 (ప్రజాజ్యోతి) :**

రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల్లో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై ఐఎన్‌టీయూసీ ప్రతినిధులు యాజమాన్యంతో చర్చించారు. బుధవారం జీఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఏరియా జీఎంలు సుంకర మధుసూదన్, కొలిపాక నాగేశ్వరరావులతో ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు కోట రవీందర్‌రెడ్డి, ఇతర ప్రతినిధులు పలు అంశాలను ప్రస్తావించారు. ఎల్-1, ఎల్-2 విధానాన్ని పునఃసమీక్షించి పనుల నాణ్యతను మెరుగుపరచాలని, క్వార్టర్లను క్రమబద్ధీకరించాలని, అవసరమైన ప్రాంతాలకు అదనపు సిబ్బందిని సర్దుబాటు చేయాలని కోరారు. సెంటినరీ కాలనీ క్వార్టర్ల మరమ్మతులు, ఓసీపీ-1లో డోజర్లు, వాహన పార్కింగ్ షెడ్, డ్రెయిన్ల శుభ్రత, కాలనీలో కోతులు, వీధి కుక్కలు, పందుల బెడద నివారణ తదితర సమస్యలను కూడా యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను పరిశీలించి ఏరియా స్థాయిలో పరిష్కరించడంతో పాటు కార్పొరేట్ కార్యాలయ పరిధిలోని అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని జీఎంలు హామీ ఇచ్చారు.



# బస్సును ఢీకొట్టిన టిప్పర్ పలువురికిస్వల్పగాయాలు

**వేములవాడ,ఆగస్ట్,26:ప్రజాజ్యోతి.**



వేములవాడ మారుపాక నంది కమాన్ వద్ద గురువారం ప్రమాదం చోటుచేసుకుంది. మెట్ పల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును వెనుక నుంచి వేగంగా వచ్చిన మొరం టిప్పర్ ఢీకొట్టింది. ప్రమాద సమయంలో బస్సులో సుమారు 50 మంది ప్రయాణికులు ఉన్నారు. టిప్పర్ డ్రైవర్ అతివేగం, నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. ఈ ఘటనలో పలువురు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని, దీంతో ప్రయాణికులు తీవ్ర దిగ్భ్రాంతికి గురై అనంతరం ఊపిరి పీల్చుకున్నారని తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

# అన్నం మిగిలిందా

## పారవేయకండి పంచిపెడదాము

### - మై వేములవాడ అన్నదాన సేవా ట్రస్ట్

**వేములవాడ,ఆగస్ట్,26:ప్రజాజ్యోతి.**

ఒక పూట కూడా తిండి దొరకని నిరుపేదలు మన పరిసరాల్లో చాలా మంది ఉన్నారు అన్నం పారవేయకండి పేదలకు పంచిపెడదాం ఈరోజు ఒక ఫంక్షన్ లో ఆహార పదార్థాలను తీసుకొని వచ్చి బుడగ జంగాల కాలనీ నందు నిరుపేదలకు ఆహారం పంపిణీ చేయడం జరిగిందని మీ ఇంట్లో గానీ మీ ఫంక్షన్ లో గాని ఏదైనా కార్యక్రమం జరిగి ఆహార పదార్థాలు మిగిలితే మై వేములవాడ అన్నదాన సేవా ట్రస్ట్ వారికి సమాచారం అందించాలని ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ కోరారు






# కన్నుల పండువగా తాపాల లక్ష్మీనరసింహస్వామి తిరుకల్యాణ మహోత్సవం

**తిమ్మాపూర్,ఆగస్టు 25 (ప్రజాజ్యోతి) :-**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ పరిధిలోని స్వయంభు శ్రీ శ్రీ శ్రీ తాపాల లక్ష్మీనరసింహస్వామి 22వ అధ్యయన బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవ వేడుకలను పురస్కరించుకుని బుధవారం రోజున స్వామివారి తిరుకల్యాణ మహోత్సవం నేత్రపర్వంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు తిరునగరి విష్ణువర్ధన స్వామి,వేద పండితులు తిరునగిరి వెంకటాద్రి స్వామి నేతృత్వంలో స్వయంభు శ్రీ శ్రీ శ్రీ తాపాల లక్ష్మీనరసింహస్వామి తిరుకల్యాణ మహోత్సవం అత్యంత శాస్త్రోక్తంగా జరిగింది. ఈ దివ్య కల్యాణ మహోత్సవానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి,కరీంనగర్ జిల్లా నలుమూల నుండి అశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. కల్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణతో పాటు, సామూహిక అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల కోసం ఆలయాన్ని విద్యుత్ కాంతులతో పూలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా ఆలయ కమిటీ అధ్యక్షులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ భారీ ఏర్పాట్లు చేశారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్‌వన్నీ కుట్రలేనని తేలింది

### - ప్రాజెక్టును నిర్వీర్యం చేయాలని చూసిన రేవంత్‌రెడ్డి, దుద్దిళ్ల- కేసీఆర్ ముందుచూపుతోనే

### తెలంగాణ దేశానికి దిక్సూచిగా నిలిచింది - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మంథని, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి):**

ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్‌గా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇన్ని రోజులు కాంగ్రెస్ పార్టీ చేసినవన్నీ కుట్రలేనని తేలిపోయిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ స్పష్టం చేశారు. బుధవారం మంథని మండలం సిరిపురం గ్రామంలోని సుందిళ్ల బరాజ్‌లో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ తోకలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నైపుణ్యతపై కాంగ్రెస్ పార్టీ మూడు సంవత్సరాలుగా చేసిన కుట్రలను వాటర్ పవర్ సెంట్రల్ రీసెర్చ్ స్టేషన్, ఎన్‌డీఎస్‌ఏ బృందం పటాపంచలు చేస్తూ హైకోర్టుకు నివేదికలు అందించిందని ఆయన తెలిపారు. కాళేశ్వరంపై చేసిన ఆరోపణలు ఏవీ నిజం కాదని నిర్ధారణ అయిందన్నారు. అతి పెద్ద ప్రాజెక్టును నిర్మించి అందుబాటులోకి తీసుకువస్తే రేవంత్‌రెడ్డి నిర్వీర్యం చేయాలని చూస్తుంటే మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ముఖ్యమంత్రి అడుగులకు మడుగులు ఒత్తుతూ చూస్తు ఉండిపోయాడని ఆయన విమర్శించారు. తండ్రి కొడుకులు ఈ నియోజకవర్గంలో అనేక ఏండ్లు పాలించి ఒక్క చెక్ డ్యాం, ఒక్క బ్రిడ్జి కట్టలేదని, అదే కేసీఆర్ హాయాంలో తాను ఎమ్మెల్యే ఉన్న సమయంలో బొక్కలవాగుపై చెక్‌డ్యాంలు, గోదావరి నదిపై బ్రిడ్జిలు నిర్మించామని గుర్తు చేశారు. 150కిలో మీటర్ల విస్తీర్ణంలో నిండుకుండలా సముద్రాన్ని తలపించేలా ఉన్న గోదావరినదిని రేవంత్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌లు నిర్వీర్యం చేయాలని ఏడారిని తలపించేలా చేశారని ఆయన ఆరోపించారు. ఇప్పటి వరకు దోచుకున్న కాడికి సరిపోతలేదని, వేల కోట్లు దోచుకున్నారని ఇప్పటికే జోరుగా ప్రచారం జరుగుతోందని, ఇప్పటకైనా దుద్దిళ్ల శ్రీధర్ కళ్లు తెరువాలన్నారు. ఆనాడు ప్రాజెక్టు ద్వారా మత్స్య సంపద పెరిగిందని, గ్రౌండ్ వాటర్ పెరిగి సాగు విస్తీర్ణం కూడా పెరిగిందని ఆయన వివరించారు. ఒకప్పుడు బతుకు దెరువు కోసం దుబాయ్‌లాంటి దేశాలకు వలసపోయిన బెస్తపల్లి వాసులు ప్రాజెక్టు నిర్మాణంతో మత్స్య సంపద పెరిగి ఇక్కడికే వచ్చారని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బరాజ్‌లో నీటిని నిల్వ చేయకపోవడంతో ఉపాధి లేక వలసబాట పట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టులో నీళ్లు నిలిపే అంశం ప్రభుత్వం మీద ఉందని దాన్ని మేం వ్యతిరేకిస్తలేమని సెంటర్ వాటర్ రిసెర్చ స్టేషన్, ఎన్‌డీఎస్‌ఏ బృందం చెప్తున్నా కానీ సుందిళ్ల బ్యారేజీకి ఏమీ కాకున్నా నీళ్లు ఆపకుండా నిర్వీర్యం చేయాలని మంథని ఎమ్మెల్యే చూశాడని అర్థం అవుతుందని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా ఇంకా ప్రజలపై మమకారం పెరుగడంలేదని, కేవలం ఢిల్లీకి మూటలు మోసుకుపోవడం తప్ప రాష్ట్ర ప్రయోజనాల గురించి ఆలోచించడం లేదని ఆయన విమర్శించారు. కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రయోజనాలు, ప్రతి వర్గం కోసం పని చేశారని, అందుకే మంచి ఫలితాలు వచ్చాయని గుర్తించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బరాజ్‌ల గేట్లు మూసి నీళ్లు ఆపాలని, లేనిపక్షంలో ప్రజలే నీళ్లు ఆపుకునే రోజులు వస్తాయని ఆయన మధుకర్ హెచ్చరించారు.





# వేములవాడలో ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు

**వేములవాడ,ఆగస్ట్,26:ప్రజాజ్యోతి.**

ఇస్లాం ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స.అ.వ.) జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించే పవిత్రమైన మిలాద్–ఉన్–నబీ (మౌలిద్) వేడుకలను వేములవాడ పట్టణంలో ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ పట్టణంలోని జామే మస్జిద్, అధ్యక్షులు మొహమ్మద్ నవాబ్ ఖాన్ మాట్లాడుతూ, మిలాద్–ఉన్–నబీ సందర్భంగా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స.అ.వ.) జీవిత సందేశాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మానవత్వం, దయ, క్షమ, ప్రేమ, సోదరభావం, శాంతి వంటి ఉన్నతమైన విలువలను ప్రవక్త ప్రపంచానికి బోధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తిప్పపురం నుంచి కోరుట్ల బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మదీనా మసీదులో భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వేములవాడ పట్టణ ముస్లిం కమిటీ మాజీ అధ్యక్షులు మొహమ్మద్ అక్రం, షాహిద్ పాషా. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అబ్దుల్ రజాక్. కోఆప్షన్ సభ్యులు. ఫీర్ మహ్మద్. కాంగ్రెస్ నాయకులు. బాబున్ మహమ్మద్ అబ్దుల్ రఫీక్. జామే మస్జిద్ ఉపాధ్యక్షులు సయ్యద్ మోసిన్. కమిటీ సభ్యులు. షబ్బీర్. అఖిల్ నజీర్. మరియు సమీర్. సోయల్ ఖాన్. అజీమ్ భాయ్ రాహుఫ్ ఖాన్. మహమ్మద్ షకీల్.



వివిధ మసీదుల అధ్యక్షులు, మత పెద్దలు, యువకులు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. కార్యక్రమం ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన పోలీస్ శాఖ డీఎస్పీ, పట్టణ సీఐ, ఎస్సైలు మరియు పోలీసు సిబ్బందికి నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఒకరికొకరు "ఈద్ మిలాద్–ఉన్–నబీ ముబారక్" అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మిలాద్–ఉన్–నబీ వేడుకలు వేములవాడ పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపాయి.

# ఉపాధ్యాయుల భరోసా

**జమ్మికుంట, ఆగస్టు26 (అక్షర కలం):**

ఆర్థిక సమస్యలతో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన దాసరి సుజాత భర్త రామమూర్తి కుటుంబానికి విద్యోదయ పాఠశాల ఉపాధ్యాయులు మానవతా దృక్పథంతో అండగా నిలిచారు. పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న సుజాత కుటుంబాన్ని ప్రిన్సిపాల్ ధనుంజయ్ గౌడ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం బుధవారం పరామర్శించింది. మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబాన్ని ఓదార్చిన ఉపాధ్యాయులు ఈ కష్ట సమయంలో సుజాతకు, ఆమె కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం ఉపాధ్యాయులంతా తమ వంతుగా రూ.6 వేల ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. కష్టకాలంలో తోటి ఉద్యోగికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ధనుంజయ్ గౌడ్ మాట్లాడుతూ.. సుజాత ఒంటరిగా భావించాల్సిన అవసరం లేదని, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం ఎల్లవేళలా ఆమెకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. భవిష్యత్తులోనూ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రహీమ్, గౌతమ్, రాజు, సమ్మయ్య, శేఖర్, శ్రీనివాస్, శివ తదితరులు పాల్గొన్నారు.



# ఒడ్యాడ్‌లో ఘనంగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

**భీమారం, ఆగస్టు 26: ప్రజాజ్యోతి**



భీమారం మండలం ఒడ్యాడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిర్మించిన నూతన గృహానికి బుధవారం గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. లబ్ధిదారు జక్కుల లాస్య దంపతులు నూతన ఇంటిలోకి ప్రవేశించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ సభ్యులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్ లబ్ధిదారు దంపతులను సత్కరించి చీర సారె అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కల నెరవేరుతోందని, అర్హులైన ప్రతి కుటుంబం ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నాయకులు సూచించారు. ప్రభుత్వం అందించిన సహకారంతో తమ సొంతింటి కల నెరవేరిందని లబ్ధిదారు దంపతులు ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కానుగంటి శ్రీనివాస్, ఉపసర్పంచ్ మంతెన భారతి–రాజేందర్, జిల్లా నాయకులు నీరటి మల్లేశం, మార్కెట్ కమిటీ సభ్యులు సురకంటి రాజారెడ్డి, ఎండి సయ్యద్, మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్, సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..

**ముత్తారం ఆగస్టు ,26 (ప్రజా జ్యోతి)**

బుధవారం రోజు మండలంలోని పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు. ఓడేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి చంద్రమౌళి గౌడ్–కవిత ల కుమార్తె సాహితీ–సతీష్ ల వివాహాశీ మంథని లోని == ఫంక్షన్ హాల్ లో నిర్వహించగా మరియు మచ్చుపేట గ్రామానికి చెందిన బక్కతట్ల లక్ష్మి– మల్లయ్య కుమారుడు, మహేష్– అనూష వివాహాశీ జరగగా ఈ వివాహ వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, ూవీజ వైస్ చైర్మన్, జిల్లా ూజ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ తాళ్లపల్లి కుమార్ గౌడ్, మచ్చుపేట సర్పంచ్ చిలువేరు జ్యోతి– లక్ష్మణ్, పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బియ్యాని శివకుమార్, మాజీ సర్పంచ్ శంకర్, కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోటగిరి శ్రీనివాస్, గౌరీ శెట్టి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ శీలం తిరుపతి, గుడి కొండల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# పార్కు సామగ్రి మాయం.. కారణమేంటి?

**రాయికల్, ఆగస్టు 26 (ప్రజా జ్యోతి)**





పెద్ద చెరువు సమీపంలోని పార్కు వద్ద కాంట్రాక్టర్, సివిల్ వర్కర్ మధ్య గొడవ జరిగినట్లు సమాచారం. ఈ ఘటన అనంతరం పార్కులో ఏర్పాటు చేసిన కొన్ని వ్యాయామ పరికరాలు, సామగ్రిని అక్కడి నుంచి తరలించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పార్కులో కొన్ని పరికరాలు లేకపోవడం, వాటి ఏర్పాటు చేసిన ప్రదేశాల్లో ఖాళీగా ఉన్న బేస్‌లు కనిపిస్తుండటంతో స్థానికుల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే పార్కు సామగ్రిని ఎందుకు తొలగించారు? ఎవరి ఆదేశాల మేరకు తరలించారు? వాటిని ఎవరు తీసుకెళ్లారు? అనే అంశాలపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పార్కుకు వచ్చే ప్రజలకు, చిన్నారులకు ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేసిన సామగ్రి తరలింపుపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. పార్కు సామగ్రి తరలింపునకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా వెలువడాల్సి ఉంది.

# మానవతా మూర్తి స్ఫూర్తితో ఆశా వర్కర్లకు ఘన సన్మానం

**రాయికల్,ఆగస్టు 26 (ప్రజా జ్యోతి)**



మానవతా మూర్తి మదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ రాయికల్ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లను ఘనంగా సన్మానించారు. సమాజ సేవకు జీవితాన్ని అంకితం చేసిన మదర్ థెరిస్సా ఆశయాలను స్మరించుకుంటూ,ప్రజారోగ్య పరిరక్షణలో నిరంతరం సేవలందిస్తున్న ఆశా వర్కర్ల సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ మాట్లాడుతూ,మదర్ థెరిస్సా అనాధలు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు, నిరాశ్రయులు, కుష్టు రోగుల సేవకే తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. కులమత భేదాలకు అతీతంగా ప్రతి మనిషిలో మానవత్వాన్ని చూసి సేవ చేసిన మహనీయురాలని పేర్కొన్నారు.అదే సేవా స్ఫూర్తితో ఆశా వర్కర్లు పట్టణాలు, గ్రామాల్లో ప్రజలకు ఆరోగ్య సేవలను చేరువ చేస్తున్నారని తెలిపారు. పిల్లలు, గర్భిణులు, వృద్ధులు, పేదలకు ఆరోగ్య అవగాహన కల్పించడంతో పాటు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో వారు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారని ప్రశంసించారు.కార్యక్రమంలో చార్టర్డ్ ప్రెసిడెంట్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు,సెక్రటరీ కనపర్తి శ్రీనివాస్, ట్రెజరర్ సుధవేని మురళీగౌడ్, మ్యాకల రమేష్,మచ్చ శేఖర్, ఆడెపురం ప్రసాద్, దాసరి గంగాధర్, సంకోజు అశోక్, పులి రమేష్, కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్, సామల సత్యనారాయణ, బుర్ల మహేష్,ఎద్దండి దివాకర్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## బక్కురి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్లేట్లెట్స్ దానం చేసిన యువకుడు

**భీమారం, ఆగస్టు 26:ప్రజాజ్యోతి**

భీమారం మండలం మోత్కరావుపేట గ్రామానికి చెందిన ఎగుర్ల రాధ జ్వరంతో బాధపడుతూ జగిత్యాలలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమెకు అత్యవసరంగా ప్లేట్లెట్స్ అవసరమని వైద్యులు సూచించడంతో కుటుంబ సభ్యులు బక్కురి ఫౌండేషన్ చైర్మన్ నరేష్‌ను సంప్రదించారు. వెంటనే స్పందించిన నరేష్ సూచన మేరకు పసునూర్ గ్రామానికి చెందిన ఈర్నాల తిరుపతి ఆస్పత్రికి వెళ్లి ప్లేట్లెట్స్ దానం చేశారు. ఆపద సమయంలో స్పందించి ప్లేట్లెట్స్ దానం చేసిన తిరుపతిని బక్కురి ఫౌండేషన్ చైర్మన్ నరేష్, ఆస్పత్రి సిబ్బంది, రోగి బంధువులు, గ్రామస్థులు అభినందించారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం, ప్లేట్లెట్స్ దానం చేయడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని వారు పేర్కొన్నారు.



## పేదింట సొంతింటి కల సాకారం,

### - ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో

### పాల్గొన్న సర్పంచ్ ఆవుల మమత తిరుపతి,

**ఎండపల్లి, ఆగస్టు 26, ప్రజా జ్యోతి,**

మండలంలోని ఉండేడ గ్రామానికి చెందిన కటుకూరి బాలమ్మ, వెంకటి దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంట్లో బుధవారం గృహప్రవేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ ఆవుల మమత తిరుపతి దంపతులకు శాలువా కప్పి ఆహ్వానించారు ,ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల సొంతింటి కలను నెరవేర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం అలాగే సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవతో ,నియోజకవర్గంలో మండలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పోతు రవి, వార్డు సభ్యులు గుండా మనోజ్, బొమ్మగాని శశిధర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ పోస్టులకు 53 మంది దరఖాస్తు

**మేడిపల్లి: ఆగస్ట్ 206 ప్రజా జ్యోతి**

ఉమ్మడి మేడిపల్లి మండల పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు 53 మంది అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. తొంబరావుపేటకు 23, మేడిపల్లి 1, 2 కేంద్రాలకు 9, గోవిందారానికి 11, పసునూరు తండాకు 10 మంది దరఖాస్తు చేసినట్లు అధికారులు తెలిపారు. 27 నుంచి ధ్రువపత్రాల పరిశీలన దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన ఈ నెల 27 నుంచి సెప్టెంబర్ 5 వరకు జగిత్యాల ఐసీడీఎస్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు సీడీపీఓ జయప్రద తెలిపారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన ధ్రువపత్రాల ఒరిజినల్స్‌తో పాటు గెజిటెడ్ అధికారి ధ్రువీకరించిన జిరాక్స్ ప్రతులను తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. నిర్ణీత తేదీల్లో హాజరై పరిశీలన ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు.

## సామాజిక న్యాయమే లక్ష్యం , ఎమ్మార్పీఎస్ ఎండపల్లి మండల అధ్యక్షుడు కుమారస్వామి,

**ఎండపల్లి, ఆగస్ట్ 26 ప్రజా జ్యోతి,**

ఎమ్మార్పీఎస్ ఎండపల్లి మండల అధ్యక్షుడిగా కొండాపూర్ గ్రామానికి చెందిన చెన్న కుమారస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళ వారం నాగవల్లి లక్ష్మీనృసింహస్వామి ఆలయ ప్రాంగణంలో జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి రేణుకుంట సాగర్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడి ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కుమారస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ధర్మపురి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు చిలుముల లక్ష్మణ్ హాజరయ్యారు. మండల అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలకు చెన్న కుమారస్వామి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మార్పీఎస్‌ను మరింత బలోపేతం చేయడంతోపాటు సామాజిక న్యాయమే లక్ష్యంగా,అణగారిన వర్గాల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దుమల గంగారాం, పోడేటి సునీల్, వెల్గటూర్ ఇన్‌చార్జి మోకేనపెల్లి సతీష్, సీనియర్ నాయకులు మంతెన లక్ష్మణ్, గ్రామ శాఖ అధ్యక్షుడు చిలుముల మొండయ్య, ఓరుగంటి నాగేష్, చొప్పదండి భూమయ్య, అర్రికిల్ల ప్రశాంత్, గజ్జెల మల్లయ్య, సూరమళ్ల ప్రభంజన్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్లలో గృహప్రవేశాలు.. ఎమ్మెల్యే సంజయ్ శుభాకాంక్షలు

**రాయికల్,ఆగస్టు 26 (ప్రజా జ్యోతి)**

రాయికల్ మండలం బోర్నపల్లి గ్రామానికి చెందిన మోడీ వనితశంకర్ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ హాజరయ్యారు. నూతన గృహంలోకి అడుగుపెట్టిన కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి చీరను కానుకగా అందజేశారు.అనంతరం వడ్డెర కాలనీకి చెందిన బోదాసు విజయకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని ఆమెకు కూడా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చీరను కానుకగా అందజేశారు. కార్యక్రమాల్లో రాయికల్ మండల గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.



